# 1. సమైక్య భారత చరితం


**నేపథ్యం:** భాషలు వేరైనా భావం ఒకటే అనే నానుడిని నిజం చేసే విధంగా **'మేరా భారత్ మహాన్'** అనే వాక్యాన్ని అదే అర్థం వచ్చేలా ఇంగ్లీషు, తెలుగు, మరాఠీ భాషలలోకి అనువదించండి.
భిన్నత్వంలో ఏకత్వం ప్రతిబింబింపచేస్తున్న మన సమైక్య భారతదేశాన్ని గురించి చదువుదాం.

సమతా మమతా సోదరభావం
సమైక్య భారత చరితమిది
సనాతనంగా జగతికి చూపిన
చక్కని జీవన మార్గ మిది || సమతా ||

ఉదాత్త భావన ఏ దెస చూచిన
ఒదిగి నుతించే వేద మిది
వసుధ జనులు ఒక కుటుంబమంటూ
పలికిన గురుకుల వాద మిది || సమతా ||

వివిధ మతాలూ విభిన్న భాషలు
వికసించిన ఉద్యానమిది
సకల సంస్కృతుల సమాదరించే
సుకవీంద్రుల ఆస్థాన మిది. || సమతా ||

సత్యదర్శనమె మతగమ్యముగా
చాటిన ఆశ్రమవాటి ఇది
విశ్వజనుల సంక్షేమం కోరే
విశాల హృదయుల వాసమిది || సమతా ||



సొంతవాక్యాల్లో ఉపయోగించండి:– ● సోదర భావం ● జీవన మార్గం ● వికసించు ● సంస్కృతి ● వివిధ

## I. వినండి-సంభాషించండి.

1. మీ కుటుంబంలోని సభ్యులు ఎవరు?
2. మీ కుటుంబ సభ్యుల్లో ఒక వ్యక్తిని గురించి పది వాక్యాలు చెప్పండి.
3. నీకు ఏ ఏ భాషలు తెలుసు?

## II. పదజాలాన్ని పెంపొందించుకుందాం.

సమత = సమానత్వం; మమత = ప్రేమ;

చరితము = చరిత్ర; సనాతనము = ప్రాచీనము;

జగతి = ప్రపంచము, విశ్వము;

దెస = దిక్కు, దిశ; నుతించు = కీర్తించు;

వసుధ = భూమి;

సుకవులు = శ్రేష్ఠమైన కవులు

## III. వినండి-ఆలోచించండి-రాయండి.

### అ. సమాధానాలు రాయండి.

1. వేదాలెన్ని? అవి ఏవి?
2. భాష యొక్క ప్రయోజనం ఏమిటి?
3. దేనిని ఉద్యానవనంగా కవి భావించారు?

### ఆ. ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. ప్రపంచానికి భారతదేశం చూపిన మార్గమేది?
2. గురుకుల వాదమేది?
3. విశాల హృదయులు కోరుకొనేదేమిటి?
4. భారతదేశ ఔన్నత్యాన్ని గురించి నీ అభిప్రాయం తెలియచేయి.

**భాష-గమ్మత్తు:**

| | |
|---|---|
| శ్రీకారం | —— ధికారం |
| ఉపకారం | —— కారం |
| —— —— కారం | ధి —— రం |
| —— రో —— కారం | సు —— కారం |
| —— ధ కారం | హా —— కారం |
| —— హంకారం | మ —— కారం |

## IV. అ. భాషావగాహన


గేయాన్ని ప్రకాశ పఠనం చేయండి. అందులోని ప్రాసపదాలతో పూరించండి.

| | | |
|---|---|---|
| చరితమిది | — | మార్గమిది |
| ↓ | | ↓ |
| | — | |
| ↓ | | ↓ |
| | — | |
| ↓ | | ↓ |
| | — | |


ఉక్తలేఖనం :- • సంక్షేమం • ఉద్యానవనం • ఆశ్రమవాటిక • సంస్కృతి • హృదయం • వసుధ

## V. సృజనాత్మకత:

**ఆ. 1. భారతీయులంతా ఒకే కుటుంబంగా వుండాలంటే ఎలాంటి గుణాలు అలవరచుకోవాలి**




**2. భారతదేశంలో ఏ ప్రాంతం వారు ఏ భాషను మాట్లాడుతున్నారో అంతర్జాల సహాయంతో కింది ఆకృతిని పూర్తి చేయండి.**




**జట్టు పని:**

‘జాతీయ సమైక్యత’ గురించి ఒక గోడ చిత్రం (పోస్టర్) తయారు చేయండి. చిత్రం + నినాదాలు లేదా గేయంలోని కొన్ని వాక్యాలను కూడా ఉపయోగించవచ్చు. గోడ చిత్రం తయారు చేసినవారి పేర్లను కూడా అందులో రాసి ప్రదర్శించండి.

**అవ్యయములు:**

లింగము, విభక్తి, వచనములు ఏ పదాలకు వుండవో అట్టి పదాలను అవ్యయాలు అంటారు.

కింది వాక్యాలు గమనించండి

1. పుస్తకం ఎక్కడ పెట్టావు?  2. అక్కడ వర్షం పడుతోంది  3. **ఔరా!** ఎంతటి తెలివైన బుడతడు

పై వాక్యాలలోని **‘ఎక్కడ, అక్కడ, ఔరా’** వంటి పదాలకు లింగము కాని, వచనము కాని, విభక్తులు కాని లేవు. ఇట్టి పదాలను **అవ్యయాలు** అంటారు.

**నేనివి తెలుసుకున్నా, నేర్చుకున్నా.**

- భారతదేశపు గొప్పదనం.
- ఇలాంటి గొప్పదేశంలో ఎలానడచుకొనుట.